# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

ఆదివారం 22 అక్టోబర్ 2023 పేజీలు : 6










తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు సంబరంగా సాగుతున్నాయి. సప్తగిరిలు భక్త సిరులతో నిండిపోతున్నాయి. తిరుమాడ వీధులు గోవింద నామ స్మరణలతో మార్మోగుతున్నాయి. సాంస్కృతిక సరాగాలు అమరాన్ని తాకుతున్నాయి. విద్యుత్ దీప కాంతులు మంత్రముగ్ధులను చేస్తున్నాయి. విరబూసిన అందాలు భక్తులను రా రమ్మని ఆహ్వానిస్తున్నాయి. దేవదేవుని దివ్యస్పర్శతో పునీతమవుతున్నాయి. తిరుమలలో శనివారం బ్రహ్మోత్సవ సంబరం ఉట్టి పడింది. మలయప్ప సూర్య చంద్రప్రభ వాహనా లపై ఊరేగుతూ భక్తులను మురిపించారు. ఆశేష జన భక్తకోటిని అనుగ్రహించారు. దేవదేవుని దివ్య మంగళ రూపాన్ని దర్శించి భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగితేలారు. కర్పూర నీరాజనాలు సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు.

తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)

## గోవిందుడు... అందరివాడేలే

తిరుమలలో అశేష భక్తులు

- సూర్య, చంద్ర ప్రభ వాహనాలపై గోవిందుడు
- భక్త సిరులతో సప్తగిరులు
- భక్తులకు మలయప్ప కనువిందు..
- కర్పూనాలతె నీరాజనాలు
- తిరుమల కొండపై బ్రహ్మోత్సవ శోభ
- అబ్బురపరచిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



## క్యాన్సర్‌తో.. పోరాటం

జగనన్న సురక్ష లాంటి ప్రభుత్వ పథకాలు ఆర్భాటాలే..

- మంచానపడ్డ పావని..
- భర్త దూరం..
- బంధువుల చెరలో పావని ..
- దాతల సహాయం కోసం ఎదురుచూపు...

2

ఇదేనేమో.. ఇంటింటికీ వైద్య సేవలు అంటే

ఇంటి వద్దకే వైద్యం అంటూ.. వాగ్ధానాలు చేసే ప్రజా ప్రతినిధులకు క్యాన్సర్ లాంటి పెద్ద జబ్బులతో బాధపడుతున్న పావని లాంటి ఎంతో మంది పేదలు(రోగులు) కనిపించరు.. ఎందుకంటే వాగ్ధానాలు నీటి మూటలకే పరిమితమవుతున్నాయి కాబట్టి... అయ్యా ఎవరైన మనసున్న పెద్దలు కాస్త సాయం చేయండి అంటూ తన బాధను చెప్పుకుంది క్యాన్సర్ బాధితురాలు పావని.



క్యాన్సర్‌తో మంచాన పడ్డ పావని

## జగనన్న ఆరోగ్య సురక్షతో... ఇంటింటికీ వైద్యం

2

- స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ
- ఉద్యమంలా జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాలు
- అధిక సంఖ్యలో రోగులు.. వైద్య సేవలపై హర్షం..

ప్రజాసమస్యలను తన సమస్యగా భావించే వ్యక్తి సీఎం జగన్



ప్రజాప్రశ్న ఆదివారం 22 అక్టోబర్ 2023

# గోవిందుడు అందరివాడేలే..!



**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** కలియుగదైవం ఏడుకొండస్వామి కొలువుతీరిన తిరుమలలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన శనివారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు సూర్యప్రభ వాహనంపై భక్తులను కటాక్షించారు. వాహనం ముందు గజరాజులు రాజసంతో నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా,మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. విశేషంగా విచ్చేసిన భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.

-సూర్యప్రభ వాహనం అంటే ఆయురారోగ్యప్రాప్తి సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్యప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నారు. ఈ ఉత్సవంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్యప్రభ, సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. అందుకే సూర్యున్ని సూర్యనారాయణుడు అని కొలుస్తున్నాం. సూర్యప్రభ వాహనంలో స్వామివారిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయి. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ శ్రీ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ఏవీ ధర్మారెడ్డి, పలువురు బోర్డు సభ్యులు, టీటీడీ అధికారులు పాల్గొన్నారు

### చంద్రప్రభ వాహనంపై శ్రీనివాసుడు

ఏడవరోజు శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవంలో తిరుమల శ్రీవారు చంద్రప్రభ వాహనంపై దర్శనమిస్తున్నారు. చంద్రుడు చల్లదానానికి, మానోల్లాసానికి కారకుడు. వేంకటాద్రిపై కొలువున్న వేంకటేశ్వరుడికి సూర్యచంద్రులు ఇరువురు రెండు నేత్రాలు. సూర్యుడు దివాకరుడు, చంద్రుడు నిశాకరుడు సూర్యకాంతితోనే చంద్రుడు ప్రకాశిస్తాడు. కనుక పగలు సూర్యప్రభ వాహనం జరిగిన తరువాత రాత్రి చంద్ర ప్రభవాహనం వైభవంగా జరిగింది. చంద్రుడు అమృత కిరణాలు కలిగినవాడు, వేంకటేశ్వరుడు దేవతలకు అమృతం పంచి పెట్టిన మోహినీ అలంకారంలో అమృత కలశంతో చంద్రప్రభ వాహనంపై భక్తులకు కనువిందు చేశారు. చంద్రుడు వల్ల సంతోషం కలుగుతుంది, చంద్రప్రభ వాహనంపై విహరిస్తున్న వేంకటేశ్వరుడిని దర్శన ద్వారా భక్తులకు మానసికోల్లాసం చేకూరుతుంది. తనను శరణు కోరిన వారి సుఖసంతోషాలకు తానే కారణమని చంద్రప్రభ వాహనం ద్వారా స్వామివారు భక్తులకు సందేశమిచ్చారు. శివుడికి చంద్రుడు శిరోభూషణమైతే శ్రీహరికి చంద్రప్రభ వాహనంగా భక్తుల ముందుకు రావడం విశేషం.

### ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఏడవ రోజైన శనివారం ఉదయం సూర్యప్రభ వాహనసేవలో వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన కళాబృందాల ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 15 కళాబృందాల్లో 408 మంది కళాకారులు పాల్గొని సంగీత, నృత్య ప్రదర్శనలతో భక్తులను పరవసింప చేశారు. మహారాష్ట్ర ముంబైకి చెందిన డాక్టర్ అనురాధ బృందం లవని అనే జానపద కళారూపాన్ని, సేలంకు చెందిన కలైవాణి బృందం కొట్టారవాయ్ అనే జానపద కళారూపాన్ని ప్రదర్శించి కనువిందు చేశారు. బెంగళూరుకు చెందిన ఇందూ బృందం శ్రీ కృష్ణావతార వైభవ లీలా విశేషాలను నృత్య రూపంలో ప్రదర్శించి భక్తులను తన్మయులను చేశారు. తిరుపతి శ్రీవేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల విద్యార్థులు, తిరుపతికి చెందిన సుకన్య బృందం సూర్యప్రభ వాహన నృత్యంతో అలరించారు. బెంగళూరుకు చెందిన శివాణి బృందం కంసాలి నృత్యం, శ్రీకాకుళం జిల్లాకు చెందిన శోభాకుమారి బుట్ట నృత్యంతో పరవసింప చేశారు. అనంతపురంకు చెందిన నాగ వర్షిణి బృందం శ్రీనివాస సంకీర్తనా నృత్య రూపకాన్ని నయనానందకరంగా ప్రదర్శించి కనువిందు చేశారు. భీమవరం కు చెందిన కేశవ కుమార్, తిరుమలకు చెందిన ఉద్యోగుల బృందం కోలాటం ప్రదర్శించారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన వాసు బృందం ముని కన్యల నృత్యం, కడపకు చెందిన కూచిపూడి నృత్యంతో కనువిందు చేశారు.

# క్యాన్సర్ తో జీవన పోరాటం !

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం వారిది కూలి పనులకు వెళ్ళనిదే పూట గడవని గడ్డు స్థితి. ఏ పాపం చేసిందో కానీ దేవుడు ఈ మహిళకు క్యాన్సర్ మహమ్మారి సోకి అన్ని మంచంలోనే కాలం వెళ్లదీస్తూ మృత్యువుతో పోరాడుతుంది. గూడూరు రూరల్ విందూరు గిరిజన కాలనీకి చెందిన నలబై శ్రీనివాసులతో కాలనీకి చెందిన పావని వివాహమైంది. పెళ్లయిన కొద్ది సంవత్సరాలకే క్యాన్సర్ వ్యాధి సోకింది. ఎన్నో ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకుంది. వ్యాధి తీవ్రత రోజురోజుకు పెరుగుతుండడంతో ఆమెను ఎక్కడ చూడబడతాదో అని కట్టుకున్న భర్త భార్యను వదిలి వెళ్ళిపోయాడు. ఎన్నో ఆసుపత్రులు తిరిగి ఉన్న వాటిని అమ్మి అప్పులు చేసి తిరుపతి నెల్లూరు చెన్నై ఇతర నగరాల్లోని ఆసుపత్రులకు వెళ్లి లక్షలు పెట్టి వైద్యం చేయించుకున్న మళ్లీ కొద్ది రోజులకే వ్యాధి నయం కాకపోవడం తిరిగి మళ్లీ యధాస్థితికి రావడం చేతుల్లో డబ్బులు లేకపోవడంతో ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లి చూపించేవారు కరువయ్యారు. దీంతో వ్యాధి తీవ్రత ఎక్కువ మలమూత్ర విసర్జన మంచంలోనే , పావని చిన్నాన్న కొడుకు, భార్య భర్తలు ఇద్దరు, పావని చెల్లెలు ఆమెను చేరదీసి కూలీనాలలు చేసి తమ వంతు సహకారం అందిస్తున్నారు. కట్టుకున్న భర్త వదిలి వెళ్లిపోవడం ఇంట్లో సంపాదించేవారు లేకపోవడంతో. మెరుగైన వైద్యం చేయించుకోవాలన్నా ఆర్థిక పరిస్థితులు లేకపోవడం . చావు బతుకుల మధ్య పావని మృత్యువుతో పోరాడుతూ ఉంది దాతలు ఆర్థిక సహాయం అందించి ఒక నిండు ప్రాణాన్ని కాపాడాలని దాతల సహాయం కోసం ఎదురుచూస్తుంది. దాతలు స్పందించి ఆర్థిక సహాయం అందించాలని ప్రార్థించుకుంటుంది. దాతలు, స్వచ్ఛంద సంస్థలు, సహాయం చేసేవారు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు 7672080106 నలభై పావని ,9515258379 అంగన్వాడి టీచర్
సంప్రదించవలసినదిగా పావనిప్రాధేయపడుతుంది .



# జగనన్న ఆరోగ్య సురక్షతో ఇంటింటికీ వైద్యం

**బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి, దశలవా రీగా వాటిని పరిష్కరించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కే దక్కిందనిస్వచ్ఛ ఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ అన్నారు . అభివృద్ధి, సంక్షేమం, విద్య, వైద్యంతో చారి త్రాత్మక నిర్ణయాలతో ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో దేశంలో ఏ ప్రభుత్వం అంత గొప్పగా ప్రజల ఆరోగ్య సంరక్షణకు కృషి చేసిన దాల లాల్లేవన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబి లకు ప్రజల నుంచి వారీ స్పందన వస్తోందన్నారు. వైద్యశిబిరంలో ఉచితంగా రక్తపరీక్షలు, బీపి, సుగర్, ఆరోగ్య పరీక్షలు చేయడమే కాకుండా, పెద్దపెద్ద వ్యాధులకు ఆరోగ్య శ్రీలో అక్కడే నమోదు చేసి రోగి కోరుకున్న కార్పొరేట్ ఆస్పత్రిలో చేర్చి, ఉచిత వైద్యం అందించనున్నట్లు తెలిపారు. ప్రజల కోసం ఇంతగా కృషి చేస్తున్న జగనిమోహనరెడ్డిని రామన్న సార్వత్రి ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకునే బాధ్యత మన అందరిపైనా ఉందన్నారు.**



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటోందని, ఈ కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని స్వచ్ఛ ఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ తెలిపారు. గూడూరు పట్టణంలోని సీ.ఎస్.ఎం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. పట్టణంలోని హైస్కూల్ రోడ్డులో ఉన్న సీఎస్ఎం ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ హాజరయ్యారు. ఆమెకు అధికారులు,సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఆరోగ్య సురక్ష శిబిరంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను దేవసేనమ్మ పరిశీలించారు. వైద్యులతో మాట్లాడారు. రోగులకు డాక్టర్లు వైద్యసేవలు అందించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో స్వచ్ఛ ఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ.. నిపుణులైన వైద్యులు ప్రజలకు అందుబాటులో వైద్య శిబిరంలో ఉంటారని, ప్రజలందరికీ పరీక్షలు నిర్వహించి వారిలో ఏమైనా ఆరోగ్యపరమైన సమస్యలు ఉంటే అవసరమైన వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. పేద ప్రజలందరికీ వైద్యం అందాలనే ఉద్దేశ్యంతో సీఎం జగన్మోహన్ రెడ్డి ఈ పథకాన్ని తీసుకొచ్చారని,అన్నిచోట్లా శిబిరాలకు స్పందన వస్తోందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ వెంకటేశ్వరరావు,నాయకులు రాఘవరెడ్డి,అన్నం మురళి,కోదండరామయ్య,గోపాల్ యాదవ్,సురేష్ రెడ్డి,సాయి,ఇమ్రాన్, వైద్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
ఆదివారం 22 అక్టోబర్ 2023

## నారా లోకేష్ తో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి భేటీ



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఉండవల్లి లోని మాజీ ముఖ్యమంత్రివర్యులు, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు నివాసంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ లో తదుపరి పార్టీ కార్యక్రమాలు తదితర అంశాలను గురించి నారా లోకేష్ అడిగి తెలుసుకున్నారు.

## తొండుగులి బిఎల్ఎం సిమెంట్ కంపెనీలో పరస్పర దాడులు




▶▶ గాయాలు పాలైన పలువురు కార్మికులను ఆస్పత్రికి తరలింపు

**సత్యవేడు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** సిమెంటు డస్ట్ పంటలపై పడుతున్నట్టు ఓరైతు ప్రశ్నించడంతో అది చివరకు దాడుల వరకు తెగబడ్డారు. ఈ సంఘటన తిరుపతి జిల్లా సత్యవేడు మండలం తొండుగులి గ్రామానికి సమీపంలో నడుస్తున్న బి ఎల్ఎం సిమెంటు కంపెనీ వద్ద శనివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా బిఎల్ఎం సిమెంట్ కంపెనీకి పక్కనే కొందరు రైతులు పంటలను సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సిమెంట్ తయారీ కంపెనీ నుంచి సిమెంటు ధూళి పంటలపై పడడంతో సంబంధిత రైతు మునికృష్ణయ్య ఆందోళనకు గురయ్యారు. ఈ క్రమంలోనే కంపెనీ వద్దకు వెళ్లి సిమెంట్ కంపెనీ నుంచి వెదజల్లుతున్న ధూళిపై అక్కడ కార్మికులను మునికృష్ణ నిడదీశారు. దీంతో కంపెనీలో పని చేస్తున్న తమిళనాడు ఫాదర్వేడు గ్రామానికి చెందిన కార్మికుడితో మునికృష్ణ వివాదం ఏర్పడింది. షాక్ ఇరువురు మధ్య మాట మాట పెరగడంతో పరస్పర దాడులకు తెగబడి కొట్టుకున్నారు. దీంతో గాయపడ్డ అయితే మునికృష్ణయ్య గ్రామానికి చేరుకున్నారు.

## శ్రీ మహాసరస్వతి అమ్మవారి రూపంలో దర్శనం ఇస్తున్న శ్రీ విజయ దుర్గ అమ్మవారు



**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** శరన్నవ రాత్రులలో మూలా నక్షత్రానికి ప్రత్యేక విశిష్టత ఉంది. చదువులతల్లి సరస్వతి రూపంలో దుర్గా దేవి దర్శన మిచ్చే పవిత్రమైన రోజు ఇది. బ్రహ్మ చైతన్య స్వరూపిణిగా సరస్వతీదేవిని పురాణాలు వర్ణిస్తున్నాయి. శ్వేత పద్మాన్ని ఆసనంగా అధిష్టించి, వీణ, దండ, కమండలం, అక్షమాల ధరించి, అభ యముద్రతోభక్తుల జ్ఞాన తిమిరాలను ఈ దేవి సంహరిస్తుంది. వ్యాసుడు, వాల్మీకి, కా ళిదాసు, మొదలైన లోకోత్తర చరిత్రులకు ఈమె వాగ్వైభవాన్ని వరంగా ఇ చ్చింది. త్రి శక్తి రూపాల్లో అమ్మ మూడో శక్తి రూపం, సంగీత– సాహిత్యా లకు అధిష్టాన దేవత. సకల జీవుల జిహ్మాగ్రంపై (నాలుకపై) ఈమె నివా సం ఉంటుంది. అమ్మను కొలిస్తే విద్యార్ధులకు చక్కని బుద్ధి వికాసం కలు గు టతుంది. అందుకే ఈ రోజున అమ్మను సరస్వతీరూపంలో ప్రత్యేకంగా పిల్లలతో (విద్యార్ధులు) పూజలు చేయిస్తారు. బాసరల్లోని సరస్వతీదేవికి ఈ దినం విశేషంగా పూజలు జరుగుతాయి. ఈ రోజు అమ్మవారి ఆధ్వర్యంలో మూలా నక్షత్ర యుక్త పూజతో విశేషంగా అక్షరాభ్యాసం చేస్తారు. దీనిని "విజయారంభం" అని పిలుస్తారు.

## పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళులు

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ప్రపంచమంతటా నిద్రలో ఉంటే పోలీసులు మేల్కొని శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం ఎండా, వాన, పగలు, రాత్రి అని తేడా లేకుండా కుటుంబంతో జరుపుకునే పండుగకు కూడా అందుబాటులో లేకుండా ప్రజల కోసం జీవించి ప్రాణాలను పణంగా పెట్టి మరణిస్తున్న పోలీసులకు వారి త్యాగాన్ని గుర్తించి మనం ప్రతి ఏటా అక్టోబర్ 21 న పోలీసుల అమరవీరుల దినోత్సవం జరుపుకుంటున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు డిప్యూటీ సీఎం కె నారాయణ స్వామి అన్నారు. శనివారం ఉదయం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో లో జరిగిన పోలీసుల అమరవీరుల దినోత్సవంలో ముఖ్యఅతిథిగా డిప్యూటి సి.ఎం , అతిధులుగా జిల్లా కలెక్టర్ కె. వెంకరమణ రెడ్డి, నగరపాలక కమిషనర్ హరిత , తుడ చైర్మన్ మోహిత్ పాల్గొని అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమర వీరులకు నివాళులర్పించి ప్రసంగించారు. ఉపముఖ్యమంత్రి కె.నారాయణ స్వామి మాట్లాడుతూ మన అందరి కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులను స్మరించుకోవడం మన విధి అని దేశం కోసం త్రుణపాయంగా పోలీసులు ప్రాణాల నర్పిస్తున్నారని, సమాజ శ్రేయస్సు కోసం శాంతియుతంగా పోరాడున్న పోలీసుల త్యాగాలను మనం గుర్తు చేసుకుంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనమందరం స్మరించు కోవడం అనేది మనం ఇచ్చే గౌరవం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తున్నదని , విధినిర్వహణలో మరణించిన వారికి అందించే పరిహారం, కారుణ్య నియామకం అమలు చేస్తున్నదని , దీనికి తోడుగా హెూంగార్డుల సంక్షేమం కోసం ప్రమాదాల్లో మరణించిన వారికి 10 లక్షలు, సర్వీస్ లో ఉన్న హెూంగార్డులు సహజంగా మరణించినా 5 లక్షల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం అందిస్తూ అండగా ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధినిర్వహణలో కుటుంబాలను సైతం ప్రక్కనబెట్టి నిరంతరం దేశం కోసం, ప్రజల కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన వారిని స్మరించుకోవడం అనేది ఒక గొప్ప కార్యక్రమం , ఒక యజ్ఞంగా బావిస్తున్నాను అన్నారు. అమరవీరుల దినోత్సవం లో మనం భాగస్వామ్యులు కావడం , స్మరించుకోవడం , వారికి సంతాపం తెలుపడం మన విధి అన్నారు. జిల్లా ఎస్ పి పరమేశ్వర రెడ్డి స్వాగత ఉపన్యాసం లో మాట్లాడుతూ దేశంలో పోలీసు అమరవీరుల తమ విధి నిర్వహణలో దేశ భద్రత కోసం పగలనక రాత్రనక శాంతిభద్రతల నిర్వహణలో ప్రాణ త్యాగాలు చేసిన వారికి ప్రతి ఏటా అక్టోబర్ 21 న వారి త్యాగాన్ని స్మరించుకోవడం మనందరి కర్తవ్యం అన్నారు. 1959 అక్టోబర్ 21న కరణ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్ కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దులలో విధులు నిర్వహిస్తుండగా చైనా రక్షణ బలగాలు సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంలో సి. ఆర్. పి. ఎఫ్. దళం దీటుగా ఎదురొడ్డి పోరాడి 10 మంది భారత జవాన్లు



ప్రాణాలు కోల్పోయారని, రక్తంతో తడిసిన నీటి బుగ్గ ప్రాంతం నేడు పవిత్ర స్థలంగా రూపుదిద్దుకున్నదని అన్నారు. ప్రతి ఏడాది అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులర్పించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. మనదేశంలో 2022 సెప్టెంబర్ మాసం నుండి ఈ ఏడాది ఆగస్టు వరకు 188 మంది, మన రాష్ట్రంలో 6 మంది అసువులు బాశారు అన్నారు. జిల్లాలో అమరులైన 5 పోలీస్ కుటుంబాల ను ఆదుకోవడం, వారి సంక్షేమం లక్ష్యంగానూ, నిరంతర విధి నిర్వహణ పోలీస్ లకు అండగా వుంటూ, స్నేహపూర్వక పోలీస్ గా ప్రజల శాంతి భద్రతల రక్షణలో భాగస్వాములుగా వుంటామని మాట యిస్తున్నామని తెలిపారు. అడిషనల్ ఎస్పీ వెంకట్రావు దేశవ్యాప్తంగా అమరులైన 188 మంది పోలీసుల పేర్లను చదువుతూ వారిని స్మరిస్తూ, ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులు, అశువులు బాసిన పోలీస్ కుటుంబాలతో సహా అందరూ అమర వీరుల స్థూపం వద్ద పూలు సమర్పించి ఘన నివాళులర్పించి, రెండు నిముషాల మౌనం పాటించారు. కార్యక్రమ ప్రారంభంలో పోలీస్ వందనం స్వీకరించిన ముఖ్య అతిధి డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్, ఎస్ పి లు. అనతరం జిల్లా ఎస్ పి, నగర పాలక సంస్థ కమిషనర్ హరిత , తుడ ఛైర్మన్ మోహిత్ రెడ్డి ప్రజా ప్రతినిధులకు ఆత్మీయ ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో అతిధులు జిల్లా అధికారులు పాల్గొని అమర వీరుల స్థూపం వద్ద నివాలర్పించి , జిల్లా అమర వీరుల సన్మానంలో పాల్గొన్నారు. జిల్లాలో అమరులైన మహమ్మద్ రఫీ, వీరాంజనేయులు, మోహన్, రమేష్ నాయక్ , సురేష్ కుమార్ కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా పలకరించి అత్యంత గౌరవం కల్పిస్తూ ప్రజాప్రతినిధుల ప్రక్కన కూర్చే బెట్టి, వారి కుటుంబ సభ్యులను సత్కరించారు.

## ఇవిఎంల ఎఫ్.ఎల్.సి ప్రక్రియను పరిశీలించిన జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్




▶▶ జిల్లాలో ఎఫ్ఎల్సి ప్రక్రియ నిబంధనల మేరకు చక్కగా జరుగుతోంది

▶▶ కలెక్టర్ ను అభినందించిన

▶▶ ఈసిఐ ప్రతినిధి, ఈవిఎం ఎఫ్ఎల్సి పరిశీలన నోడల్ అధికారి

**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** భారత ఎన్నికల కమిషన్ వారిచే ఓటింగ్ యంత్రాల ఎఫ్.ఎల్.సి ప్రక్రియ పరిశీలన కొరకు జిల్లాకు కేటాయించబడిన జాయింట్ ఛీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, కర్ణాటక మరియు ఎఫ్ ఎల్ సి ప్రక్రియ పరిశీలనా నోడల్ అధికారి వి. రాఘవేంద్ర, తిరుపతి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె. వెంకట రమణ రెడ్డితో కలిసి రేణిగుంట వద్ద సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ గోడౌన్ లో భద్రపరచబడిన ఈవిఎం లను, అక్కడ జరుగుతున్న ఎఫ్.ఎల్.సి. ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారు. శనివారం ఉదయం భారత ఎన్నికల కమిషన్ వారిచే ఈవిఎంల ఎఫ్.ఎల్.సి ప్రక్రియ పరిశీలన కొరకు జిల్లాకు కేటాయించబడిన జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, కర్ణాటక మరియు ఈవిఎం ఎఫ్ఎల్సి పరిశీలనా నోడల్ అధికారి జిల్లా కలెక్టర్ తో కలిసి రేణిగుంట వద్ద సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ గోడౌన్ లో భద్రపరచబడిన ఈవిఎం ల ఎఫ్.ఎల్.సి. ప్రక్రియను పరిశీలించారు. ఈవిఎం ఎఫ్ ఎల్ సి పరిశీలనా నోడల్ అధికారికి జిల్లా కలెక్టర్ ఎఫ్ఎల్సీ ప్రక్రియ ఏర్పాట్లను వివరించారు. నోడల్ అధికారి వారు బెల్ ఇంజినీర్లతో ఈవిఎం ల పనితీరును తనిఖీ చేస్తున్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేసి పలు సూచనలు చేశారు. అలాగే ఈవిఎం గోడౌన్ ను పరిశీలించారు. నిర్వహిస్తున్న విజిటర్స్ రిజిష్టర్, భద్రత ఏర్పాట్లను తదితరాలను పరిశీలించారు. ఎఫ్ఎల్సీ తనిఖీ అనంతరం మాట్లాడుతూ తాను భారత దేశంలోని పలు ప్రాంతాల్లో ఈవిఎం ఎఫ్ఎల్సీ ప్రక్రియ ఏర్పాట్లను చూశానని , తిరుపతి జిల్లాలో ఎఫ్ఎల్సీ ప్రక్రియ ఏర్పాట్లు బాగున్నాయని, చక్కగా నిబంధనల మేరకు ఉన్నాయని కలెక్టర్ ను అభినందించారు. ఈవీఎం ల నోడల్ అధికారి కోదండరామి రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతిని ధులు ఐ.ఎన్.సి. చిరంజీవి,సిపిఐ (ఎం) సెల్వరాజ్, ఆమ్ ఆద్మీ పార్టీ డా. వేంకట రమణ, రేణిగుంట తాసిల్దార్ ఉదయ సంతో ష్, ఎలక్షన్స్ తాసిల్దార్ సురేష్, డిఎస్పీ, భద్ర తా సిబ్బంది, విధులు కేటాయించబడిన సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
ఆదివారం 22 అక్టోబర్ 2023

# కోట ఎంపీడీఓ కార్యాలయం ముట్టడి.. !




- రిలే నిరాహార దీక్షలో గిరిజనులు
- కోటలో ఆంధ్ర ప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు.
- కోట ఎంపీడీఓ కార్యాలయానికి తలుపులు
- ఎంపీడీఓకి వ్యతిరేకంగా నినాదాలు.
- సమాజ వికాస భవనం గిరిజనులకు దక్కే వరకు పోరాటం ఆగదు.
- భవనం హద్దులను సర్వే చేసి కాలనీ పరిధిలోనే ఉన్నట్టు నిర్ధారించిన రెవిన్యూ సిబ్బంది.

**కోట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా కోట పంచాయతీ పరిధిలోని నల్లపరెడ్డి శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీ ఆవరణలో ఉన్న సమాజ వికాస భవనం సమస్య చిలికి చిలికి గాలి వానగా మారింది.. కోట ఎంపీడీఓగిరిజన సంక్షేమ సంఘం నాయకులకు భవనం ఖాళీ చేయించి అప్పగిస్తానని ఒక్కరోజు గడువు కోరడంతో, ఆమె చెప్పినట్టుగానే నాయకులు, గిరిజనులు ఆశతో కోటకి రాగా, ఎంపీడీఓ అందుబాటులో లేకపోవడంతో వారు అగ్గి మీద గుగ్గిలమయ్యారు. కోట ఎంపీడీఓ కార్యాలయం ముట్టడించి రిలే నిరాహార దీక్ష చేపట్టారు. సుమారు 30 ఏళ్ళ క్రితం దివంగత మాజీ మంత్రి నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోటలోని గిరిజనుల కోసం ఆరు ఎకరాలు విరాళంగా ఇచ్చి ఓ కాలనీ ఏర్పాటు చేసారు. కాలనీకి అనుబంధంగా ఆటవిడుపు కోసం సమాజ వికాస భవనం నిర్మించిన విషయం తెలిసిందే. దీంతో సదరు భవనం శిధిలావస్థకు చేరడంతో మరమ్మత్తులు చేసి అప్పగిస్తామని అడగడంతో వారు అంగీకరించారు. ఈ క్రమంలో భవన నిర్మాణం పూర్తి చేసారు. గిరిజనులకు ఇవ్వకుండా ప్రైవేట్ మహిళా బ్యాంకు యాజమాన్యం వారికి ఇచ్చేందుకు నిర్ణయించి ఈ నెల 20వ తేది ప్రారంభోత్సవ కార్యక్రమానికి సిద్ధం చేసారు. విషయం తెలుసుకున్న గిరిజనులు కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డిని కలిసి గిరిజనుల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసి, జరిగినదంతా వివరించి గోడు వెళ్ళబోసుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రసన్న జిల్లా కలెక్టర్ కు కాలనీ నేపథ్యం, సమాజ వికాస భవనం ఉద్దేశ్యం అంతా పొందుపరుస్తూ లేఖ రాసారు. సమాజ వికాస భవనం మాకంటే.. మాకు.. అని ఇరువర్గాల మధ్య తీవ్ర వివాదం ఏర్పడడంతో ప్రారంభోత్సవ కార్యక్రమం నిలిచిపోయింది. యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిఎల్ శేఖర్ భవనం విషయమై ఎంపీడీఓ భవానితో ఫోన్ లో మాట్లాడగా, ఆమె ఒకరోజు గడువు కోరారు. శనివారం భవనం తాళాలు అప్పగిస్తానని చెప్పడంతో ఆయన కోట ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చారు. ఎంపీడీఓ ఆ సమయంలో లేకపోవడంతో కాలనీ గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎంపీడీఓ కార్యాలయం వద్దకు చేరుకొని కార్యాలయాన్ని ముట్టడించి బైఠాయించారు. కార్యాలయ సిబ్బంది లోనికి వెళ్లకుండా తాళాలు వేసి ఆందోళన చేపట్టారు. రిలే నిరాహార దీక్ష పూనుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ భవానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకుడు శేఖర్ విలేకరులతో మాట్లాడుతూ. సమాజ వికాస భవనం గిరిజనులకే అప్పగిస్తాను అని పిలిపించి, తాళాలు ఇవ్వకుండా ఎంపీడీఓ మొహం చాటేసారని ఆరోపించారు. ఆందోళన ఉధృతం కావడంతో సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని పరిస్థితిని చక్కదిద్దారు. ఈ క్రమంలో తహసీల్దార్ పద్మావతి ఆదేశాలతో రెవిన్యూ సిబ్బంది, సర్వేయర్ల సాయంతో భవనం హద్దులను సర్వే చేసారు. భవనం ప్రభుత్వ స్థలంలో ఉందా..? అక్రమణలో ఉందా..? పరిశీలించారు. అక్రమణలో లేదని, కాలనీ పరిధిలోనే ఉందని ప్రాధమికంగా నిర్ధారణకు వచ్చారు. ఆ సమయంలో గిరిజన సంఘ నాయకులు తహసీల్దార్ తో మాట్లాడుతూ. గిరిజనులకు ఇచ్చిన భవనం ప్రైవేట్ బ్యాంకు వారికి కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేసారు. గిరిజనులకు భవనంపై సర్వ హక్కులున్నాయని, వారిని ఒప్పించే మరమ్మత్తులు చేపట్టారని. తీరా నిర్మాణం పూర్తయ్యాక ఇలా అమాయక గిరిజనులను మోసం చేయడం సబబా..? అని ప్రశ్నించారు. గిరిజనులకు భవనం అప్పగించే వరకు వదలిపెట్టేది లేదని తెగేసి చెప్పారు. ఈ ఆందోళన కార్యక్రమం ఆద్యాంతం విముక్తి చిరుతల్ కక్షి పార్టీ గూడూరు నియోజకవర్గం కార్యదర్శి ఆర్వీ రమణయ్య పాల్గొన్నారు. కాగా. సమాజ వికాస భవనం తాళాలు ఇస్తామని ఎంపీడీఓ భవాని పిలిపించి జగనన్న సురక్ష కార్యక్రమంలో ఉన్నానని చెప్పారని తెలిపారు. ఆమె మాటల్లో పొంతన లేకపోవడంతోనే దీక్షకు కూర్చున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. నెల్లూరు జిల్లా ఎస్టి ఎస్టి విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ చౌటూరు శ్రీనివాసులు, జిల్లా మహిళా నాయకులు మేకల సులోచన, కోట సర్పంచి ఇండ్ల వెంకట రవణమ్మ, కోట మాజీ ఎంపీటీసీ తిరుమలశెట్టి ప్రసాద్, కోట మండల కన్వీనర్ చింతపూడి అన్నయ్య స్థానికులు పాల్గొన్నారు.




# పవన్ కళ్యాణ్‌ను కలిసిన జిల్లా జనసేన నేతలు



పవన్ కళ్యాణ్ కు వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మ వారి వెండి ప్రతిమ బహుకరణ

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను జనసేన జిల్లా నాయకులు అమరావతిలోని జనసేన రాష్ట్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి, నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు , రాష్ట్ర నాయకులు సుందరరామిరెడ్డిలు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయాల గురించి కాసేపు ముచ్చటించారు. నెల్లూరు జిల్లాలో జనసేన పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. గతంలో 470 కిలోల వెండితో పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేసిన సంగతి తెలిసిందే .ఆ చిత్ర పటాన్ని తాను చూశానని ,బాగుందని పవన్ కళ్యాణ్ సంతోషాన్ని వ్యక్తం చేశారు . ప్రస్తుతం వెండితో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ప్రతిమను తయారు చేయించి దసరా నవరాత్రుల సందర్భంగా పవన్ కళ్యాణ్ కు బహూకరించారు . గతంలో తయారు చేసిన తన ఫోటో నేడు తయారు చేసిన అమ్మవారి ప్రతిమలు చాలా బాగున్నాయి సుజయ్ అంటూ ప్రశంసించారు. అదే విధంగా జనసేన పార్టీ తరపున ఒక్క నెల్లూరు నగరంలో 9570 ఓటర్లను చేర్పించినందుకు, అదే విధంగా రాష్ట్రంలోనే నెల్లూరు నగరం ప్రథమ స్థానంలో నిలిపినందుకు ఆయన జిల్లా నాయకులకు అభినందనలు తెలిపారు.

# నారా లోకేష్ ను కలిసిన గూడూరు మాజీ ఎమ్మెల్యే



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మంగళగిరిలోని టిడిపి కేంద్ర పార్టీ కార్యాలయం నందు జరుగుతున్న రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఆయన జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుని మర్యాదపూర్వకంగా కలిశారు. లోకేష్ బాబు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపునకు కృషి చేయాలని అన్నారు.

# చంద్రబాబు ఆరోగ్యం మెరుగుపడాలని ప్రత్యేక పూజలు

- మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం టిడిపి నేతలు



**సూళ్లూరుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం మెరుగుపడాలని కోరుతూ శనివారం మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి శ్రీ చెంగాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టిన వైసీపీ ప్రభుత్వం ఆయన అంతమొందించాలని ప్రయత్నిస్తుందని అన్నారు. చంద్రబాబు నాయుడుకి ఎలాంటి కీడు తలపెట్టిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పగ తడాఖా చూపిస్తారని హెచ్చరించారు. వైసీపీ అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలవాలని కోరారు. అనంతరం అక్రమ కేసుల్లో అరెస్ట్ అయిన చంద్రబాబు నాయుడు వెంటనే విడుదల కావాలని అమ్మవారికి టిడిపి నాయకులు పూజలు నిర్వహించారు. అనంతరం భారీ స్థాయిలో కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి కార్యదర్శి ఏ జి కిషోర్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు మాధవ్ నాయుడు, బీసీ సెల్ నేత చిట్టేటి పెరుమాళ్, కుదిరి పెంచలయ్య పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ కు ఘన స్వాగతం

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రెండు రోజుల పర్యటన నిమిత్తం శనివారం రాత్రి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గౌ. అబ్దుల్ నజీర్ వారికి ఘనస్వాగతం లభించింది. జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి, ఎస్. పి పరమేశ్వర రెడ్డి, అడిషనల్ ఎస్.పి. కులశేఖర్ , ఆర్ డి ఓ కనక నరసా రెడ్డి, డిప్యూటి కలెక్టర్ లు భాస్కర్ నాయుడు, శ్రీనివాసులు, రేణిగుంట తహసిల్దార్ ఉదయ సంతోష్, డి ఎస్ పి భవ్య , స్వాగతం పలుకగా విమానాశ్రయంలో ఏర్పాట్లను రెవెన్యూ , పోలీస్ అధికారులు పర్యవేక్షించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ రోడ్డు మార్గాన తిరుమల బయలుదేరి వెళ్ళారు. రాత్రి తిరుమలలో బస చేసి ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుని మద్యాహ్నం 12 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని బెంగళూరు వెళ్లనున్నారు.







